
మన్సూరాబాద్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజశేఖర్‌రెడ్డి, పవన్‌కుమార్


సన్నబియ్యం బ్యాగును మహిళకు ఎత్తుతున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ నర్సింహారెడ్డి


హస్తినాపురం డివిజన్‌లోని రేషన్‌షాప్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోండి

● ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ● రేషన్‌షాపుల్లో బియ్యం పంపిణీని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని 2బీహెచ్‌కే డిగ్నిటీ డబుల్ బెడ్రూమ్ కాలనీలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ప్రజలకు అందించాలని డీలర్లకు ఆయన సూచించారు.

● మన్సూరాబాద్ చౌరస్తా, మధురానగర్ కాలనీలోని రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు.

లింగోజిగూడ, నాగోల్, కొత్తపేటలో..

కొత్తపేట: లింగోజిగూడ, నాగోల్, కొత్తపేట డివిజన్ల పరిధిలోని రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, కార్పొరేటర్లు దరపల్లి రాజశేఖర్‌రెడ్డి, పవన్ కుమార్ ప్రారంభించారు.

లింగోజిగూడ డివిజన్‌లో..

ఎల్‌బీనగర్: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని పలు రేషన్ దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జీహెచ్ఎంపీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.

ఆర్కేపురం డివిజన్‌లో..

ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్ రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత ప్రాంభించారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో..

సరూర్‌నగర్ : బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్, బడంగ్‌పేట్ రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీని బడంగ్‌పేట్ మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ప్రారంభించారు.

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో మంగళవారం బాలాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మాజీ మేయర్ పారిజాతానర్సింహారెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ వినియోగదారులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో..

నాదర్‌గుల్‌లోని రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీని మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు వల్లపు సుభాన్‌యాదవ్ ప్రారంభించారు.

అల్మాస్‌గూడలో..

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, సరూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ బంగారు సత్యనారాయణ ప్రారంభించారు.

అనాజ్‌పూర్‌లో...

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు.

నందనవనంలో..

చంపాపేట: హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, రాజీవ్‌శెట్టినగర్ కాలనీలోని రేషన్ షాపులో సన్నబియ్యాన్ని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ సుజాతనాయక్ పంపిణీ చేశారు.

హస్తినాపురంలో..

హస్తినాపురం డివిజన్‌లోని వీఎన్‌ఆర్‌కాలనీలోని రేషన్‌షాప్‌లో సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు దెంది శశిధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు.

కర్మన్‌ఘాట్‌లో..

చంపాపేట డివిజన్‌లోని కర్మన్‌ఘాట్‌లోని శుభోదయకాలనీలోని రేషన్‌షాప్‌లో సన్నబియ్యం పంపిణీని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈపూరి బద్రీనాథ్ ప్రారంభించారు.

చంపాపేటలో..

చంపాపేట డివిజన్‌లోని బైరామల్‌గూడ, కర్మన్‌ఘాట్, దుర్గాభవానీనగర్, సుల్తాన్‌వాల్యాలోని పలు రేషన్‌షాప్‌లలో సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు.


బాలాపూర్‌లో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతారెడ్డి


వనస్థలిపురంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహయాదవ్, సాయికిరణ్


లింగోజిగూడ సమతాపురిలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి


హైదరాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండడంతో వెలవెలబోతున్న ఓల్డ్‌మలక్‌పేటలోని ఓ రేషన్ దుకాణం

సన్నబియ్యంతో ప్రతి పేదవాడి గడపలో ఆనందం

● జీహెచ్ఎంపీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో ప్రతి పేదవాడి గడపలో ఆనందం వ్యక్తమవుతోందని జీహెచ్ఎంపీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వడ్డెరబస్తీకి చెందిన రాజు, సరిత దంపతులు మంగళవారం రేషన్‌షాపులో సన్నబియ్యం తీసుకున్నారు. వాటితో అన్నం వండి భోజనానికి రాజశేఖర్‌రెడ్డి, ఇతర కార్యకర్తలను ఆహ్వానించారు. అక్కడ భోజనం చేసిన తర్వాత రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.


రాజు ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం తింటున్న రాజశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు


హయత్‌నగర్‌లో రేషన్‌షాపు వద్ద సన్నబియ్యం కోసం బారులుదీరిన లబ్ధిదారులు

సర్కారు బియ్యానికి భలే డిమాండ్

● రేషన్ షాపులు తెరవక ముందే క్యూ

● ఎర్రటి ఎండను సైతం లెక్క చేయని లబ్ధిదారులు

● పరిసరాల్లో కనిపించని దళారులు

హయత్‌నగర్/చంపాపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకానికి పేదల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఏప్రిల్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మంగళవారం ఎల్‌బీనగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలోని ఆయా రేషన్‌షాపులకు లబ్ధిదారులు ఉదయం 8గంటలకే చేరుకున్నారు.

చంపాపేట, హస్తినాపురం డివిజన్‌లతో పాటు చాల చోట్ల షాపులు తెరవక ముందే లబ్ధిదారులు వచ్చి క్యూలైన్లలో నిలబడ్డారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా రేషన్ బియ్యం తీసుకుని వెళ్లారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు షాపుల వద్ద జనం నిలబడి బియ్యం తీసుకుని వెళ్లారు. సాయంత్రం రేషన్ షాపులను తెరవడంతో మళ్లీ లబ్ధిదారులు బారులుదీరి కనిపించారు. ఒక్కో షాపులో దాదాపు 100 క్వింటాళ్ల బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు సచారం. హయత్‌నగర్‌లోని కమ్మరి బస్తీలోని రేషన్ షాపులో మధ్యాహ్నం 2 గంటల వరకు సుమారు 70 క్వింటాళ్ల బియ్యం లబ్ధిదారులు తీసుకెళ్లారు. ఈ లెక్కన ఒక్కో షాపులో సుమారు 200 నుంచి 300 మంది లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లారు.

సన్నబియ్యం అమ్మని లబ్ధిదారులు

నిన్నా.. మొన్నటి వరకు రేషన్ షాపుల వద్ద రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన దళారులు ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. గతంలో లబ్ధిదారులు రేషన్ షాపులో బియ్యం తీసుకుని పక్కకు రాగానే దళారులకు రూ. 12కు కిలో చొప్పున అమ్మేవారు. ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తుండడంతో లబ్ధిదారులు అమ్మకుండా ఇంటికి తీసుకెళ్తున్నారు.

పేదలకు ఉపయోగకరం

ప్రతినెలా అంత్యోదయ కార్డు ద్వారా 35కిలోల దొడ్డు బియ్యం తీసుకెళ్తాం. నేటి నుంచి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం వల్ల మాలాంటి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

-చంద్రకళ, దివ్యాంగురాలు, నందనవనం, హస్తినాపురం


మన్సూరాబాద్ డివిజన్ డబుల్ బెడ్రూమ్ కాలనీలోని రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారుల క్యూ


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న దిగంబర్‌గుప్తా, యుగంధర్‌గుప్తా తదితరులు

ఆర్యవైశ్య సంఘం పంచాంగం ఆవిష్కరణ

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం మూసారాంబాగ్ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని మంగళవారం ఆవిష్కరించారు. మూసారాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రేణికింది దిగంబర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పబ్బ యుగందర్ గుప్తా, కోశాధికారి గుండి శ్రీనివాస్‌గుప్తాతో కూడిన బృందం ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించి సంఘం సభ్యులకు పంపిణీ చేశారు. అంతకుముందు అర్చకుడు కాటూరి శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించి రాశి ఫలితాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు వేణుగోపాల్ గుప్తా, తడకమళ్ల చంద్రమోహన్‌గుప్తా, మహంకాళి రమేష్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు తడకమళ్ల బాలకృష్ణ గుప్తా, పద్మ రవీందర్‌గుప్తా, గుడిపాటి గోవర్ధన్‌గుప్తా, అప్పన సాంబశివరావు ఉపాధ్యక్షులు గౌరి వెంకటేశ్ గుప్తా, మోటూరి శ్రీనివాస్‌గుప్తా, చిట్టిళ్ల రాంనారాయణగుప్తాతో పాటు పలువురు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల అరెస్ట్

హయత్‌నగర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ యూనివర్సిటీ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో పాల్గొనేందుకు హయత్‌నగర్ నుంచి మంగళవారం బయలుదేరిన సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. హయత్‌నగర్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, కమిటీ సభ్యుడు గణేష్‌గౌడ్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వంశీ సీపీఎం కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు ప్రభుత్వ భూముల వేలం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.


హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సీపీఎం నాయకులు


రాజుయాదవ్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

శ్రీ రామభక్తసమాజం అధ్యక్షుడిగా రాజుయాదవ్

సైదాబాద్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఉప్పరిగూడ శ్రీ రామభక్త సమాజం నూతన అధ్యక్షుడిగా రాజుయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఉప్పరిగూడ రామాలయంలో రాజుయాదవ్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సంపత్ యాదవ్, నిరంజన్‌యాదవ్, ధన్‌రాజ్‌యాదవ్, వీరేశ్, గోపీయాదవ్, యాట ప్రమోద్ కుమార్, అజయ్, క్రాంతి, ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో గ్రూప్-1లో 5వ ర్యాంకు సాధించిన కృతిక

సరూర్‌నగర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): పట్టుదల, ఏకాగ్రత ఉంటే అనుకున్నది సాధించవచ్చు అనడానికి గ్రూప్-1లో 5వ ర్యాంకు సాధించిన సిద్దాల కృతిక ప్రత్యక్ష నిదర్శనమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. ఉమ్మడి సరూర్‌నగర్ మాజీ ఎంపీపీ, మీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్యబీరప్ప కుమార్తె కృతిక గ్రూప్-1లో 5వ ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే. మంగళవారం ఎమ్మెల్యే సబితారెడ్డి ఆమెను తన నివాసానికి ఆహ్వానించి తేనీటి విందు ఇచ్చారు. అనంతరం ఆమెకు బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ కృతికకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ఆమె ప్రజా సేవలో ఉన్నత స్థానాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృతిక తల్లిదండ్రులు లావణ్యబీరప్ప, పలువురు మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


కృతికకు జ్ఞాపిక అందజేసి అభినందిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన యుగంధర్‌శర్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 48వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును సబితా ఇంద్రారెడ్డి యుగంధర్‌శర్మకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్‌కేపురం డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల నగేష్, సాజిద్, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, వలిగొండ దీపు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

● ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐ కాలనీ ఫేజ్-2లో చేపట్టబోయే యూజీడీ పనులకు ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, లగ్గోని శ్రీధర్ గౌడ్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆటిజం పిల్లల పెంపకంపై సెమినార్

కొత్తపేట, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 11గంటలకు కొత్తపేటలోని మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల సంస్థలో ఆటిజం పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర- సవాళ్లను అధిగమించడంపై సెమినార్ నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సెమినార్‌కు హైటెక్‌సిటీ యశోద హస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా.విజయసారథి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. గౌరవ అతిథులుగా సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల బయోకెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.టి.పావనికిరణ్మయి, సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయోగ్నస్టిక్స్ (సీడీఎఫ్‌డీ) మిషన్ ప్రోగ్రామ్ ఆన్ పీడియాట్రిక్ రేర్ డిజార్డర్స్ సైంటిస్ట్ డా.నీరజ చిలుకోటి కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

నేను మంజూరు చేయిస్తే.. మీరు శంకుస్థాపన చేస్తారా?

● ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆగ్రహం

వనస్థలిపురం, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): 'నేను మంజూరు చేయించిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా తన అనుచరులతో కలిసి శంకుస్థాపన చేయడం సహించరానిదని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీ ఫేజ్-2 నుంచి ఆర్టీసీ కాలనీమీదుగా వెళ్లే భూగర్భ డ్రైనేజీ పనులకు నిధులు కావాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ సహకారంతో జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి రూ.55లక్షలు మంజూరు చేయించామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ పనులకు ఈ నెల 8 లేదా 9న జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించడానికి సన్నాహాలు చేసుకుంటుండగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా మంగళవారం తన అనుచరులతో కలిసి శంకుస్థాపనలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 'నేను తీసుకువచ్చిన అభివృద్ధి పనులకు సంబంధించిన సాంక్షన్ లెటర్‌ను చూపిస్తున్నానని, మీరు అభివృద్ధి పనులకు నిధులు తెచ్చినట్లు నిరూపిస్తే బహిరంగ క్షమాపణకు నేను సిద్ధం' అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహయాదవ్, సాయికిరణ్‌గౌడ్, హరిందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి


మార్కెట్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు

వ్యవసాయ మార్కెట్‌లో చలివేంద్రం ప్రారంభం

ఓల్డ్‌మలక్‌పేట ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లోని మిర్చియాడ్‌లో మార్కెట్ అధికారులు మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఎస్‌జీఎస్ దామోదర్, మార్కెట్ గ్రేడ్‌వన్ కార్యదర్శి చిలక నర్సింహారెడ్డి కమీషన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, కృష్ణ, జగదీష్, సురేష్, ఈశ్వరయ్య, విశ్వం, కొండల్ మార్కెట్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో నగర క్రీడాకారుడి సత్తా

● రెండు స్వర్ణాలు, ఒక రజతం కైవసం చేసుకున్న జుహిత్

మారేడుపల్లి, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): తైవాన్ దేశంలోని జుబేర్ నగరంలో మార్చి 26 నుంచి 30 వరకు జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీల్లో సికింద్రాబాద్ మారేడుపల్లికి చెందిన క్రీడాకారుడు చలంచర్ల జుహిత్(17) రెండు స్వర్ణాలు, ఒక రజత పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా మారేడుపల్లిలోని తన నివాసంలో జుహిత్ తల్లిదండ్రులు డాక్టర్ సునీల్ కుమార్, సంధ్యారాణి మంగళవారం దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జూనియర్ మెన్స్ కేటగిరీలో క్యాడరేట్ విభాగాల్లో సోలో డాన్స్‌కు రజత పతకం, పెయిర్ స్కేటింగ్, పెయిర్ డ్యాన్స్‌లో స్వర్ణ పతకాలు సాధించాడు. నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న జుహిత్ తన నాలుగవ ఏట నుంచే స్కేటింగ్‌లో శిక్షణ పొందాడు. 2022లో అహ్మదాబాద్‌లో జరిగిన 36వ నేషనల్ గేమ్స్‌లో పెయిర్ డ్యాన్స్‌లో కాంస్య పతకం సాధించాడు. చైనాలో 2023లో జరిగిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సోలో డాన్స్ కేటగిరీలో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ దేశ గౌరవ, ప్రతిష్ఠలను పెంచుతున్న తమ కుమారుడు ప్రపంచ కప్‌ను సాధించాలని జుహిత్ తల్లిదండ్రులు ఆకాంక్షించారు. తమ కుమారుడికి శిక్షణ ఇస్తున్న కోచ్‌లు అనూప్‌కుమార్ యామ, అమర్‌నాగ్ యామలకు కృతజ్ఞతలు తెలిపారు.


తల్లిదండ్రులతో కలిసి పతకాలను చూపిస్తున్న జుహిత్


ప్రశంసాపత్రాలు అందుకున్న చిన్నారులు

ఆకట్టుకున్న కవి సమ్మేళనం, నృత్య ప్రదర్శన

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 1(ఆంధ్రజ్యోతి): ఉగాది పండగను పురస్కరించుకుని దిల్‌సుఖ్‌నగర్ సంస్కార భారతి సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, చిన్నారుల నృత్య ప్రదర్శన నిర్వహించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న ఏడుగురు కవులను నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెలుట్ల విజయకుమార్, రాష్ట్ర సంఘటన మంత్రి జేపీ నిరంజన్, రాష్ట్ర కార్యదర్శి జ్యోతి శేఖర్, రాష్ట్ర మాతృశక్తి కన్వీనర్ సుష్మా, సంగీత విద్యా రాష్ట్ర ప్రముఖ్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.